మహబూబాబాద్ జిల్లా కురవిలో ఓటు వేసేందుకు బారులు తీరిన ప్రజలు

డోర్నకల్: ఉయ్యాలవాడలో ఓటు వేసేంపదకు క్యూలో ఉన్న ఓటర్లు

నర్సింహులపేట: కొమ్ములవంచలో బారులు తీరిన మహిళా ఓటర్లు

ఇనుగుర్తి: మండలకేంద్రంలోని హైస్కూల్‌లో మహిళా ఓటర్లు

ఓటెత్తిన చైతన్యం..

- మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు 68.6 శాతం నమోదు
- ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు
- పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు, పరిశీలించిన ఎస్పీ

మహబూబాబాద్, మే 12 (నమస్తే తెలంగాణ): మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో సోమవారం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఓటు వేసేందుకు జనం పోటెత్తారు. ఉదయం నుంచే పోలింగ్ కేం ద్రాల వద్ద బారులు తీరారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో అక్కడక్కడా ఈవీఎంలు మొ రాయించగా, అధికారులు వాటిని సరిచేసి పోలింగ్‌ను ప్రారంభించారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ములుగు, ఇల్లెందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గాల్లో సాయం త్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. సాయంత్రం 4గంటల వరకు కేంద్రాల్లోకి వచ్చిన వారికి ఓటు వేసేందుకు అనుమతి ఇచ్చారు. నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో మాత్రం సాయంత్రం 6గంటల వరకు పోలిం గ్ జరిగింది. ఆరు గంటలలోపు పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన ఓటు వేసే అవకాశం ఇచ్చారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో మండల కేంద్రాలు, పలు గ్రామాల్లో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. మహబూబాబాద్ పార్లమెం ట్ పరిధిలోని ములుగు, నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్, ఇల్లెందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గా ల్లో 1809 పోలింగ్ కేంద్రాలు ఏర్పా టు చేశారు. వీటిలో 317 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉండగా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలు సజావుగా ముగియడంతో అటు అధికారులు, ఇటు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పార్లమెంట్ పరిధిలో 1809 పోలింగ్ కేంద్రాల్లో 6వేల మంది పోలీసు సిబ్బంది తోపాటు మరో 1500 మంది కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పా టు చేశారు. కొత్తగూడ మండలం పోలారం గ్రామంలో ఈవీఎం అరగంట మొరాయించింది. టెక్నీషన్ సహాయంతో సరి చేసి పోలింగ్‌ను నడిపించారు.

ఓటుహక్కు వినియోగించుకొని సిరా గుర్తు చూపుతున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, మానుకోట ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు దంపతులు, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్, ఎం.డేవిడ్, ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ కుటుంబ సభ్యులతో కలిసి తదితరులు జిల్లాకేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు దంపతులు

ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దంపతులు

బయ్యారం: పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరులో ఓటు వేసేందుకు బారులు తీరిన ప్రజలు

పెరిగిన పోలింగ్ శాతం

గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి పోలింగ్ శాతం పెరిగింది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 14,24, 385 ఓట్లుండగా, 9,83, 707 ఓట్లు పోలయ్యాయి. 69.06 పోలింగ్‌శాతం నమోదు అయింది.

ఒకరిపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండల పరిధి గాంధీపురంలో దేవనబోయిన శ్రీకాంత్ అనే ఓటరు ఓటు వేసిన అనంతరం సెల్ ఫోన్‌తో ఫొటో తీసుకుంటున్నాడు. అక్కడే ఉన్న పోలింగ్ పీవో వీరన్న పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై దీపికా రెడ్డి తెలిపారు.

కురవి: పెద్దతండాలో ఓటు వేసేందుకు లైన్‌లో నిలబడిన మాజీ మంత్రి సత్యవతిరాథోడ్

తొర్రూరు: ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలో ఓటు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

తొర్రూరు: ఓటు హక్కు వినియోగించుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ఓటు వేసి.. వీడియో తీసి..

వాట్సాప్‌లో పోస్టు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నెల్లికుదురు : ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నెల్లికుదురు మండలం హేమ్లతండా ప్రాథమిక పాఠశాలలోని 160వ పోలింగ్ ఓ వ్యక్తి ఓటు వేస్తూ వీడియో తీసి, దానిని వాట్సాప్‌లో పోస్టు చేశాడు. కాంగ్రెస్ పార్టీ గు ర్తుకు ఓటేస్తూ వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో కనిపించడంతో ఇతర పార్టీల నాయకులు అభ్యంత రం చెప్పారు. దీంతో ఆయా పార్టీల కార్యకర్తల నడుమ వాగ్వాదం జరిగింది. విషయం తెలుసుకున్న ఎస్సై పోలింగ్ కేంద్రానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కాగా, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఓటు వేస్తూ వీడియో తీసి, వాట్సాప్‌లో పోస్టు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే క్రాంతికిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హేమ్లతండా గ్రామపంచాయతీ పరిధి ఇస్ర తండాకు చెందిన బానోత్ బాలకృష్ణ సెల్‌ఫోన్‌తో పోలింగ్ కేంద్రానికి వెళ్లి, ఓటేస్తూ వీడియో తీసి, సోషల్ మీడియాలో పోస్టు చేసినట్లు తెలిపారు. సెక్టార్ అధికారి ద్వారా విషయం తెలుసుకొన్న హేమ్లాతండా పోలింగ్ కేంద్రం ప్రిసైడింగ్ అధికారి ఎస్.నాగరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలకృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నెల్లికుదురు: మేచరాజుపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్‌లో ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధుడిని వీల్‌ఛైర్‌లో తీసుకెళ్తున్న ఎన్నికల సిబ్బంది

మహబూబాబాద్, బయ్యారం మండలాల్లో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతులు

బయ్యారం: గంధంపల్లిలో బారులు తీరిన ఓటర్లు

పెద్దవంగర: చిట్యాలలో బారులు తీరిన ఓటర్లు

వృద్ధాశ్రమంలో ఉంటే ఓటెయ్యొద్దట..

- కాంగ్రెస్ నాయకుల జులుం
- ఏడుగురిలో ఒకరికి మాత్రమే ఓటు వేసే అవకాశం
- వెనుదిరిగిన మిగిలిన ఆరుగురు వృద్ధులు

మహబూబాబాద్, మే 13 : అనాథాశ్రమంలో ఉంటే ఓటెయ్యొదట.. ఓల్డ్ ఏజ్‌హోమ్‌లో ఉన్న వృద్ధులను ఓటెయ్యకుండా అడ్డుకుని కాంగ్రెస్ నాయకులు జులుం ప్రదర్శించారు. మహబూబాబాద్ మండలంలోని సికింద్రాబాద్ తండాలో దైవకృప అనాథాశ్రమంలో ఏడుగురు వృద్ధులు ఉన్నారు. వారందరికీ ఆధార్ కార్డులు ఆ ప్రాంతంలో నివే ఉన్నాయి. గతంలో ఎన్నికల్లో ఓట్లు వేశారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా, సోమవారం ఆ వృద్ధులు ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌కు వెళ్లగా కొంత మంది రెడ్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అనాథ వృద్ధులు ఓటు వేయొద్దని అడ్డుకున్నారు. దీంతో సికింద్రాబాద్ తండా మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు ఇస్తారి వృద్ధులు ఎందుకు ఓటు వేయొద్దో తెలపాలని ప్రశ్నించారు. లేదు...లేదు అనాథాశ్రమంలో ఉన్న వారు ఓటు వేయవద్దని కాంగ్రెస్ నాయకులు తెగేసి చెప్పారు. ఈ క్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకుడు కేఎస్ఎన్ రెడ్డికి మాజీ సర్పంచ్ ఇస్తారి సమాచారం అందించాడు. పోలింగ్ బూత్‌కు చేరుకున్న కేఎస్ఎన్ రెడ్డి వృద్ధులను ఓట్లు వేయించేందుకు తీసుకెళ్తుండగా కాంగ్రెస్ నాయకులు మళ్లీ అడ్డుకున్నారు. విషయం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితకు చేరింది. హుటాహుటిన ఆమె రెడ్యాల పోలింగ్ బూత్ వద్దకు వెళ్లిగా, అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు యత్నించాయి. దీంతో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఏం.. అనాథాశ్రమంలో ఉంటే ఓట్లు వేసే స్వాతంత్ర్యం లేదా...? వారికి ఎక్కడ ఆధార్ కార్డు ఉంటే అక్కడ ఓటు కల్పిస్తారని, అనాథ వృద్ధులకు ఓటు హక్కు ఉందో లేదో తెలుసుకుని మాట్లాడాలని ఎంపీ అభ్యర్థి కవిత కాంగ్రెస్ నాయకులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి ఒక్కరికీ ప్రజాస్వామ్యంలో ఓటు వేసే హక్కు ఉందని చెప్పారు. చివరికి తహసీల్దార్ చెప్పినా కాంగ్రెస్ కార్యకర్తలు మద్యం మత్తులో ఉండి వృద్ధులను అక్కడి నుంచి కదలనియ్యలేదు. అందులో ఒకరిని మాత్రమే ఓటు వేసేందుకు పంపారు. మిగతా ఆరుగురు వృద్ధులను ఓటు వేయకుండా అడ్డుకున్నారు.

వెంకట్రాంపురంలో గంటపాటు అంతరాయం

వెంకట్రాపురం పోలింగ్ స్టేషన్ సందర్శించి వివరాలు తెలుసుకుంటున్న ఏస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

బయ్యారం : మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ బూత్ నంబర్ 26లో సుమారు గంటపాటు పోలింగ్‌కు నిలిపోయింది. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలోని వెళ్లిన ఓ వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్ గుర్తుపై సిరా చుక్క అంటించడంతోపాటు పోలింగ్‌స్టేషన్ వెళ్తున్న ఓటర్లకు సిరా చుక్క అంటించిన వద్ద ఓటు వేయాలని సూచించాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఏజెంట్ల ద్వారా అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఏజెంట్లు అభ్యంతరం చెపపడంతో గంటపాటు పోలింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. అనంతరం ఎన్నికల అధికారులు కొత్త ఈవీఎంను ఏర్పాటు చేసి ఓటింగ్‌ను ప్రారంభించారు. విషయం తెలుసుకున్న ఎస్పీ పోలింగ్‌స్టేషన్ సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. సిరా చుక్క వేసిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ నిర్వాహకులకు సూచించారు. గంటసేపు పోలింగ్ నిలిచిపోవడంతో లైన్లలో ఉన్న మహిళలు, వృద్ధులు ఇబ్బందిపడ్డారు.

రైలు నుంచి జారిపడి ఒకరి మృతి

నర్సింహులపేట, మే 13: రైలు నుంచి జారి పడి ఒకరు మృతిచెందారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని నర్సింహుపురంబంజర లాలి తండాకు చెందిన గుగులోత్ చంద్రకాంత్(27) మహారాష్ట్ర తమ బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి 12న రైలులో స్వగ్రామానికి బయలుదేరాడు. ట్రైన్‌లో బాత్ రూంలోని వాష్‌బేషన్‌లో చేతులు కడుక్కొంటుండగా, కాలు జారి రైలు పట్టాల కిందపడి మృతి చెందాడు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

తొర్రూరు,మే 13: విద్యుదాఘాతంతో మహిళ మృతిచెందిన ఘటన తొర్రూరు మండలం కంతాయపాలెం గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఎస్సీ కాలనీకి చెందిన బొల్లికొండ నాగమణి తన ఇంట్లో ఇనుపతీగెతో కట్టిన దండెంపై దుస్తులు ఆరేస్తుండగా ఒక్కసారిగా కరెంటు షాక్‌కు గురైంది. ఇంటి పక్కనే ఉన్న డొనుక కొమురమ్మ (60) కాపాడేందుకు వెళ్లి తాను కూడా విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్ర గాయాలైన నాగమణిని కుటుంబ సభ్యులు తొర్రూరు ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఎస్సై జగదీశ్‌ను వివరణ కోరగా, ఘటన వాస్తవమేనని, ఫిర్యాదు అందని కారణంగా కేసు నమోదు చేయలేదన్నారు.

ఓటు వేసి వచ్చి.. గుండెపోటుతో మహిళ..

వీరమ్మ (ఫైల్)

నర్సింహులపేట, మే 13: ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుని ఇంటికి వచ్చి గుండెపోటుతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం .. గ్రామానికి చెందిన దొంతు వీరమ్మ(55) సాయంత్రం 4.30 గంటలకు బూత్ నంబర్ 22లో ఓటు హక్కు వినియోగించుకుంది. అనంతరం చిన్న కుమారుడు అశోక్ ద్విచక్రవాహనంపై ఇంటికి వచ్చి లోపలికి నడుచుకుంటూ వస్తున్న క్రమంలో గుండెపోటు వచ్చి కింద పడి మృతి చెందింది. మృతురాలికి భర్త నర్సయ్యతోపాటు ముగ్గురు కుమారులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT

jobs Apply Now!

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253 NT-3277

CHANGE OF NAME

★I, MOTILAL BANOTHU (Old Name), R/o. H.No. 2-4-678, Gokul Nagar, Hanumakonda Dist., T.S., India., have Changed my name as MOTILAL BANOTHU to MOTHILAL NAIK BANOTH (New Name), S/o. BHOJYA NAIK BANOTH, in all my Records. NTW-00

CHANGE OF NAME

★I, SREENIVAS REDDY LINGALA, R/O: H.No. 1-3-84/A, Geetha Nagar, Degree College Road, Jangaon, Warangal-Jangoan-506 167. Changed My Name as SRINIVAS REDDY LINGALA, S/o. Prabhakar Reddy Lingala. NT-327625

CHANGE OF NAME

★I, GOURI BANOTHU (Old Name), R/o. H.No. 2-4-678, Gokul Nagar, Hanumakonda Dist., T.S., India., have Changed my name as GOURI BANOTHU to GOWRI BANOTH (New Name), W/o. MOTHILAL NAIK BANOTH, in all my Records. NTW-00

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565